**08-03-2017** **ఓంశాంతి** **మధువనం**

# నిమిత్త టీచర్లు మరియు సర్వబ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులకు మధుర స్మృతి పత్రము

ప్రాణప్రియులైన అవ్యక్త బాప్‌దాదాకు అతి స్నేహీలు, సదా ప్రీతి యొక్క రీతిని నిర్వర్తించేవారు, దీపము మనసుకు ప్రీతిపాత్రులైన దీపపు పురుగులు, సదా ఆత్మిక గీతమును గానము చేసేవారు మరియు సంతోషాలతో నాట్యము చేసేవారు, విశ్వ కల్యాణ సేవలో ఉపస్థితులైన నిమిత్త టీచరు అక్కయ్యలు మరియు దేశ విదేశములలోని సర్వ బ్రాహ్మణ కుల భూషణ సోదరీ సోదరులు, ఈశ్వరీయ స్నేహ సంపన్నమైన మధుర స్మృతిని స్వీకరించండి.

పిదప సమాచారమేమనగా – మీరందరూ చాలా హృదయపూర్వకంగా 81వ త్రిమూర్తి శివ జయంతి సందర్భంగా శివ భోళానాథుడైన బాబాను ప్రత్యక్షము చేసే సేవలను చేసారు, చాలా మంచి–మంచి సమాచారాలు అన్ని వైపుల నుండి లభిస్తున్నాయి. ఇప్పుడైతే హోలీ యొక్క పావన పర్వము కూడా సమీపములో ఉంది. బాబాకు చెందినవారుగా అయ్యారంటే హోలీ(పావనం)గా అయిపోయారు. హోలీ పండుగనాడు అందరూ ఒకరిపై ఒకరు ఏ విధంగా రంగు వేసుకుంటారో అలా మీ శ్రేష్ఠ సాంగత్యపు రంగును అందరికీ వేస్తూ, మిలనపు గానసభను జరుపుతూ వెళ్ళండి. ఇటువంటి సుందర స్మృతి చిహ్న పండుగకు కూడా అందరికీ చాలా–చాలా అభినందనలు.

ఇప్పుడైతే మనందరమూ సదా ఎవర్‌రెడీగా ఉంటూ నాలుగు సబ్జెక్ట్‌లలో మంచి మార్కులను తీసుకోవాలి, అందుకొరకు ఉదయము నుండి రాత్రి వరకు ఈశ్వరీయ నియమాలు మరియు మర్యాదల ప్రమాణంగా నడుస్తూ ఉండాలి. ఏ విషయములోనూ ఆశ ఉండకూడదు, కోరిక ఉండకూడదు, బాబా ఏ సేవను చేయిస్తున్నారో, దానిని చేస్తూ, చేయిస్తూ సంగఠనలో చాలా చాలా మధురంగా, అతీతంగా మరియు ప్రియంగా అయ్యి నడవాలి.

మన తపస్యలో త్యాగవృత్తి ఎలా ఉండాలంటే ఏ వస్తువుపైనా, ఏ వైభవాలపైన, ఏ ఆత్మపైన లేక శరీరముపైన మోహం ఉండకూడదు. పంచ వికారాలలో కూడా అహంకారం మరియు మోహానికి సెలవు ఇచ్చెయ్యాలి, వీటిని ఎప్పుడూ ఉపయోగించకూడదు. అహంకారం కొంచెము కూడా ఉండకూడదు, ఏ వ్యక్తి లేక వైభవము పైనా మోహం ఉండకూడదు, ఇలా ఉన్నట్లయితే మన మనసు సత్యంగా ఉంటుంది మరియు బుద్ధి శీతలంగా ఉంటుంది. మన ఈ చదువు ఎటువంటిదంటే తూగటము, ఆగటముల నుండి ముక్తులైపోయి, సదా అలర్ట్‌గా ఉండగలరు, నిర్లక్ష్యముగా ఉండకూడదు. సమయము చాలా బలమైనది అని అంటారు, కనుక ఈ సమయమునకు చాలా చాలా విలువనివ్వాలి. ఒక్క నిమిషము, ఒక్క క్షణము కూడా వ్యర్థముగా పోనట్లయితే సమయమునకు చాలా విలువనిచ్చినట్లు. సత్యత, స్వచ్ఛత, నిరాడంబరతలలో ఉన్నట్లయితే ఖర్చు మరియు సమయము రెండూ మిగులుతాయి. ఇప్పుడూ దేనినీ కూడా నా చేతిలో పట్టుకుని ఉండకూడదు, ఏది వచ్చినా అది నేరుగా యజ్ఞ సేవలోకి వెళ్ళిపోవాలి. యజ్ఞ సేవ ఎంత చేస్తే అంత లాభము ఉంది. నేను ఎటువంటి కర్మను చేస్తానో నన్ను చూసి ఇతరులు కూడా చేస్తారు అన్నదానిని నేను చూసాను, కనుక నేను ఎటువంటి కర్మను చెయ్యాలంటే నన్ను చూసి ఇతరులకు కూడా ప్రేరణ లభించాలి. దీనికి తోడుగా బాబాతో మన యోగము యథార్థముగా ఉన్నట్లయితే అది మన సురక్షణ అవుతుంది, సురక్షణలో సేవ ఉంది, బాబా మాలికుడు, మనము బాలకులము. ఏ విషయము ఎదురుగా వచ్చినాగానీ అదేమీ పెద్ద విషయము కాదు, ఆలోచించవద్దు, ఆలోచించటం ద్వారా విషయము పెద్దదైపోతుంది, క్షణములో సర్దుకునిపోయినట్లయితే విషయము చిన్నదైపోతుంది లేక ఇముడ్చుకోవటం ద్వారా అసలేమీ లేనట్లే అయిపోతుంది. నిజంగా నేను సాక్షీగా అయి చూస్తాను, ఎప్పుడూ ఏ చింతనూ చేసి ఉండను ఎందుకంటే మాలికుడైన బాబా కూర్చుని ఉన్నారు, పని బాబాది, మనమెందుకు చింతించాలి, ఆ! సేవలో సేవాధారి అయినట్లయితే ధారణ కూడా మంచిగా ఉంచుకోవాలి. ధైర్యము మరియు సత్యతల ద్వారా మొత్తము కార్య వ్యవహారమంతా మంచిగా నడుస్తూ ఉంది. చెప్పండి, మీ అందరిది కూడా ఇదే అనుభవము కదా! ఈ సమయములో మధువనములో డబల్ విదేశీ ముఖ్యమైన టీచర్లు మరియు అనన్యులైన సోదరీసోదరులకు చాలా మంచి రిట్రీట్ నడుస్తూ ఉంది. అందరూ "సింపుల్ లైఫ్" అన్న టాపిక్‌పై చాలా మంచి గంభీరమైన ఆత్మిక సంభాషణలను మరియు యోగ తపస్యలను చేస్తున్నారు. అచ్ఛా –

అందరికీ చాలా చాలా ప్రియస్మృతులు.

ఈశ్వరీయ సేవలో
బి.కె. జానకిదాది.

## అవ్యక్త ప్రేరణలు

## "మాలలతో అలంకరించబడిన మాలాధారులు, విజయమాలలోని మణులుగా అవ్వండి"

1. మాల పిల్లలైన మీ విశేష స్మృతిచిహ్నము, బాబా ప్రతి ఒక్కరి మెడలో మెరుస్తున్న మాలలను, ఒరిజినల్ మాలలను ధరింపచేసారు. ఈ మాలలతో సదా అలంకరించబడి ఉండండి, ఈ హారము ఎల్లప్పుడూ ఉన్నట్లయితే మాయ కూడా ఓడిపోతుంది. మాలలను చూసి మాయ పరిగెత్తిపోతుంది మరియు మీరు విజయులుగా అయిపోతారు.
2. సదా మాలాధారులుగా ఉండేందుకు ఆత్మరూపీ మణినే చూస్తాము, దీనిని తప్ప మరిదేనినీ చూడము అని మీకు మీరే ప్రతిజ్ఞ చెయ్యండి. దీనివలననే మాలలోని మణిగా అయ్యి మొత్తము సృష్టి మధ్యలో మెరుస్తారు, ఎప్పుడైతే స్వయము మణిగా అవుతారో అప్పుడే మెరుస్తారు. ఎవరైతే చాలా సమయము నుండి విజయులుగా అయ్యి ఉంటారో వారే విజయమాలలోని మణిగా అవుతారు.
3. మాలకు సమీపంగా రావాలన్నట్లయితే మచ్చలేనివారుగా అవ్వండి, ఇందుకొరకు బ్రహ్మాబాబా ఇన్ని సంవత్సరాలు సాకార రూపములో ఏ కర్మలనైతే చేసారో వాటిని ఫాలో చెయ్యండి. ఏ పనిని చేసేటప్పుడైనా దానికి ముందే ఈ కర్మను మేము చెయ్యవచ్చునా అన్నదానిని నిర్ణయించుకోండి. ఒకవేళ చెయ్యకూడదు అన్నట్లయితే బ్రేక్ ఇచ్చేసెయ్యండి. ఫాలో ఫాదర్ గుర్తు రావటం ద్వారా ఎప్పుడూ ఫెయిల్ అవ్వరు, మచ్చలేనివారుగా అయిపోతారు.
4. బ్రహ్మాబాబా పిల్లలను తనకంటే ముందు ఎలా ఉంచుతారో అలా విజయరత్నాలు కూడా అందరికీ తమ సాంగత్యపు ప్రభావమును వేస్తారు. వారి ఎదురుగా ఎవరు వచ్చినా కూడా వారు విజయులుగా అయిపోతారు. ఇప్పుడు ఈ సేవ మిగిలి ఉంది. కోట్లలో కొద్దిమందే విజయులుగా అవుతారని కాదు, కానీ ఎవరు ఎలా ఉంటారో అలాగే తయారుచేస్తారు. అనేకులను విజయులుగా తయారుచెయ్యగల విజయరత్నాలే మాలలోని ముఖ్యమైన మణులు.
5. దివ్యగుణాలనే మాలను ఏ విధంగా ప్రతి ఒక్కరూ నంబర్‌వార్‌గా ధరించారో అలా మేల్కొన్న అనేక దీపాల మాలను మీ మెడలో వేసుకోవాలి. చైతన్య దీపాల మాలలను ఇక్కడ మీ మెడలో ఎన్ని వేసుకుంటారో అంతగా అక్కడ ప్రజలు తయారవుతారు. కనుక అటువంటి మాలలతో మిమ్మల్ని మీరు అలంకరించుకోవాలి. ఎన్ని దీపాల మాలలను ఇప్పటివరకు వేసుకున్నాము అన్నదానిని పరిశీలించుకోండి. లెక్కపెట్టగలరా లేక లెక్కలేనంతమంది ఉన్నారా?
6. సాకారునితో స్నేహము అనగా మొత్తము వంశవృక్షముతో స్నేహము, సాకారుడు ఒంటరివారు కారు. ప్రజాపిత బ్రహ్మా కనుక వారితోటి పరివారము ఉంది. మీరందరూ మాలలోని మణులు కదా! మాలలో మణి ఒంటరిగా ఉండదు. మాలలో స్మృతి అనే ఒకే సూత్రములో, స్నేహములో పరివారము ఇమిడియుంది.
7. విజయమాలలో 108 మణులు ఉన్నాయి, వాటిలో నంబర్‌వన్ మణి మరియు 108 మణి, రెండింటినీ సంపూర్ణము అని అంటారా, అనరా? విజయరత్నము అని అంటారా? విజయరత్నము అనగా తమ నంబరు ప్రమాణంగా సంపూర్ణతను ప్రాప్తి చేసుకునేవారు. వారికొరకు మొత్తము డ్రామాలో అదే సంపూర్ణత యొక్క ఫస్ట్ స్టేజ్ ఉంది. కనుక ప్రతి ఒక్కరూ తమ తమ నంబరు ప్రమాణంగా సంపూర్ణతను ప్రాప్తి చేసుకుని మాలలో తిరుగుతారు.
8. ఇప్పుడు బాప్‌దాదా మరియు దైవీ పరివారపు స్నేహ సూత్రములో మణులుగా అయ్యి తిరగాలి. స్నేహసూత్రములో తిరుగుతున్న మణిని నేను అన్న ఈ నషా ఉండాలి. మాలలోని మణులను చాలా శుద్ధితో పెట్టడం జరుగుతుంది. దానిని తీసినా చాలా శుద్ధతాపూర్వకంగా తీస్తారు. కనుక మనము కూడా అటువంటి అమూల్య మణులము, దీనిని అర్థం చేసుకోవాలి.
9. ధర్మస్థాపకులు ఏ విధంగా ఇక్కడ నుండి సందేశమును తీసుకుని, సంస్కారాలను నింపుకుని వెళ్తారో మరల అదే సంస్కారము ఇమర్జ్ అయి ఉంటుంది. అలా మీ అందరికీ మీ మీ భక్తులు మరియు ప్రజలు ఎలా

ఉన్నారో వారు కూడా సంస్కారాలను నింపుకుని వెళ్తారు. ఇప్పుడు ఒకవేళ భక్తుల ఎదురుగా స్పష్టమైన మూర్తిని చూపించనట్లయితే వారిలో ఆ సంస్కారాలు ఎలా నిండుతాయి? కనుక కేవలము ప్రజలను తయారుచేసుకోకూడదు, తోడుతోడుగా భక్తులలో కూడా ఆ సంస్కారాలను నింపాలి. ఇప్పుడు భక్తుల మాల మరియు ప్రజల మాల రెండూ ప్రత్యక్షమవుతాయి. ప్రతి ఒక్కరికీ తమ రెండు మాలల సాక్షాత్కారము జరుగుతుంది.

10. ఇప్పుడు మీరందరూ ఆశా సితారలు, తరువాత సఫలతా సితారలుగా అవుతారు. సఫలత మీ మెడలోని హారము. సంగమములో ఇదే విశేషమైన అలంకారము, సఫలత యొక్క మాల యథాయోగ్యంగా, యథాశక్తిగా ప్రతి ఒక్కరి మెడలో పడి ఉంది. ఇలా అలంకరించబడియున్న పిల్లలు బాప్‌దాదాకు చాలా మంచిగా అనిపిస్తారు.

11. మాలలోని మణుల విశేషత ఏమిటంటే – ఏకమతము కలిగినవారై ఒక్కరి సూత్రములో తిరుగుతారు. ఒక్కరి పైనే లగనము, ఏకరస స్థితి మరియు ఏకమతములు కనుక అందరూ ఒక్కటే. ఒకేరకమైన మణులు కనుక ఒకే దారములో తిరుగుతారు. కనుక ఒక్కరి మతముపై నడిచేవారు మరియు పరస్పరములో కూడా ఏకమతులై ఉంటారు, సంకల్పాలు కూడా ఒకేరకమైనవి. ఏకమతము కొరకు భిన్నతను తమ లోపలే ఉంచేసుకోండి, బయటకు రానివ్వకండి. ఇముడ్చుకునే శక్తి ద్వారా ఏకమతపు వాతావరణము తయారవుతుంది మరియు పరస్పరములోని ఏకత ద్వారానే సమీపంగా వస్తారు, తరువాత మాలలు అలంకరించబడతాయి.

12. నేను విజయమాలలోని విజయీరత్నాన్ని అన్నదానిని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. ఇటువంటి స్మృతిలో ఉండటం ద్వారా ఎప్పుడూ ఓడిపోరు. ఇందుకొరకు సంపూర్ణ బలి చెయ్యాలి. ఇటువంటి మహాబలుని ముందు మాయకు చెందిన ఎటువంటి బలమూ నడవజాలదు. ఇటువంటి విజయరత్నాల మెడలో బాప్‌దాదా అలౌకిక స్నేహము యొక్క మాలలను ధరింపచేస్తారు.

13. ఏ పిల్లలైతే ప్రారంభము నుండి మనసా–వాచ–కర్మణల ద్వారా వచ్చిన సమస్యలు లేక విఘ్నాలపై విజయులుగా అయ్యారో, దాని అనుసారంగా వారి విజయమాల తయారైంది. మొదటి నుండీ చూసినట్లయితే నా విజయమాల ఎంత పెద్దది అన్నది తెలిసిపోతుంది. చతుర్భుజునిలోని విజయమాల గుర్తు ఏదైతే ఉందో అది కేవలము ఒక్కరిది కాదు, అది విజయరత్నాల గుర్తు. ఇప్పుడు ఎవరు ఎంతగా విజయ మాలలను ధరించే అధికారులుగా అవుతారో దాని అనుసారంగా అంతగానే భవిష్యత్తులో కిరీటము, సింహాసనము లభిస్తాయి.

14. ఏ కర్మ చేసేదానికన్నా ముందే మాకు విజయము నిశ్చితమయ్యే ఉంది అన్నదానిని ముందుగా నిశ్చయించుకోండి. అనేక కల్పాలు విజయులుగా అయ్యారు. అనేక కల్పాలు, అనేకసార్లు విజయులుగా అయ్యి విజయమాలలో తిరిగేవారు, పూజ్యనీయులుగా అయ్యారు కనుక చేసిన ఆ కర్మనే ఇప్పుడు రిపీట్ చెయ్యాలి, కనుకనే తయారైయున్న......అని అనబడుతుంది.

15. ఒకరికొకరు సమీపంగా వస్తూ–వస్తూ సమానంగా అవుతూఉంటారు, కనుక ఏ విధంగా వీరు ఇరువురూ (దీదీ–దాదీ) ఒక్కరిగా కనిపిస్తారో, అలా ఇప్పుడు వీరందరూ ఒక్కటిగా కనిపించినట్లయితే ఇప్పుడు మాల తయారైంది అని అంటారు. స్నేహ సూత్రములో తయారైపోయినట్లయితే మణులు సహజంగానే తిరుగుతాయి. స్నేహసూత్రములో ముత్యాలు అతి సమీపంగా ఉంటాయి, అప్పుడే మాల తయారౌతుంది. సమీపతయే మాలను తయారుచేస్తుంది. కనుక స్నేహ సూత్రము తయారైంది కానీ ఇప్పుడు మణులు ఒకదానికొకటి సమీపంగా వచ్చేందుకు మనో భావన మరియు స్వభావములు కలవాలి, అప్పుడే మాల ప్రత్యక్షంగా కనిపిస్తుంది.

16. నిరంతర స్మృతిలో ఎలా అయితే ఉండాలో అలా నిరంతర విజయులుగా అవ్వండి. ఇందుకొరకు ఈ రోజు మొత్తము రోజులో సంకల్పాలు, మాటలు, కర్మలు, సంబంధాలు, సంపర్కము, స్నేహము, సహయోగము మరియు సేవలలో విజయునిగా ఎంతవరకు అయ్యాను అన్నదానిని పరిశీలించుకోండి. ఒకవేళ చాలాకాలము నుండి సదా విజయులు, ప్రతి అడుగులో విజయులు, ప్రతి సంకల్పములో విజయులుగా ఉన్నట్లయితే విజయమాలలో సమీప మణిగా అవ్వగలరు.ములోకి రాకండి. వాటి వర్ణన కూడా చెయ్యకండి. వినండి, సహించండి మరియు ఇముడ్చుకోండి.